మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ


NAMASTE TELANGANA



జూన్ 23న నీట్ పీజీ

షెడ్యూల్ మార్చిన ఎన్ఎంసీ

> 6



సద్గురుకు బ్రెయిన్ సర్జరీ

నిలకడగా జగ్గీ వాసుదేవ్ ఆరోగ్యం

> 6

గురువారం THURSDAY 21.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 286 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 6-19, సూర్యాస్తమయం: 6-27. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి తెల్లవారుజామున 4-44 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 1-26 వరకు. వర్జ్యం: పగలు 12-57 నుంచి పగలు 2-44 వరకు. రాహుకాలం: పగలు 1-54 నుంచి పగలు 2-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-22 నుంచి ఉదయం 11-10 వరకు. అమృతకాలం: రాత్రి 11-39 నుంచి రాత్రి 1-26 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# చార్జిషీట్‌లతో కాలయాపనా?

## డిఫాల్ట్ బెయిల్ అందకుండా చేయడానికేనా?

## మీ వైఖరితో నిందితులు జైళ్లలో మగ్గాల్సిందేనా?

## ఈడీ వైఖరిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వైఖరిపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. మనీ లాండరింగ్ కేసుల్లో విచారణకు సంబంధించి ఈడీ అనుసరిస్తున్న తీరును తప్పుబట్టింది. నిందితులకు డిఫాల్ట్ బెయిల్ (స్టాట్యూటరీ బెయిల్) నిరాకరించేందుకు ఈడీ అధికారులు వరుసగా అనుబంధ చార్జిషీట్లు దాఖలు చేయడాన్ని ప్రశ్నించింది. కోర్టులో విచారణ జరుగకుండానే నిందితులను నిరవధికంగా జైల్లోనే ఉంచడమేంటని నిలదీసింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్రంలోని బీజేపీ సర్కారు > 2వ పేజీలో

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- దర్యాప్తు పూర్తయ్యేంతవరకు నిందితులను అరెస్టు చేయకూడదనేది డిఫాల్ట్ బెయిల్ ముఖ్య ఉద్దేశం.
- నిందితుడిని అప్పటికే కస్టడీలోకి తీసుకొన్న మీరు (ఈడీ) వరుసగా అనుబంధ చార్జిషీట్లు దాఖలు చేస్తూ అతడిని జైల్లోనే ఉండేలా చేశారు.
- నిందితుడికి డిఫాల్ట్ బెయిల్ దక్కకూడదన్న ఉద్దేశంతోనే చేశారా?
- ఈడీ చర్యలతో కోర్టులో విచారణ జరుగకుండానే సదరు నిందితుడు ఏకంగా 18 నెలలు జైల్లోనే గడిపాడు. ఇది బాధాకరం. ఈడీ చర్య నిందితుడి హక్కులకు ఆటంకం కలిగించేదిగా ఉన్నది.
- మీ దర్యాప్తు పూర్తయ్యేవరకు.. కోర్టు ఈ కేసుపై విచారణ చేయవద్దని మీరు (ఈడీ) చెప్పలేరు.
- నిందితుడిని అరెస్టు చేయగానే.. కోర్టులో విచారణ మొదలుపెట్టాలి.
- కోర్టులో విచారణ ఆలస్యమవుతుందన్న కారణంతో డిఫాల్ట్ బెయిల్‌ను తిరస్కరించడానికి కూడా వీల్లేదు.

## అభిషేక్ బోయినపల్లికి బెయిల్

షరతులతో మంజూరు చేసిన సుప్రీంకోర్టు > 2

• పంటశయ్యపై కృషీవలుడు



కాలువ నీళ్లు వస్తాయనుకొని సాగు చేసిన రైతుకు కన్నీళ్లే మిగిలాయి. పొట్టదశలో పొలం ఎండిపోవడంతో రైతు వేదన అంతాఇంతా కాదు. కష్టపడి వేసిన పంట కండ్లముందే పోతుంటే.. తట్టుకోలేక అదే పొలంలో పడి రోదించాడు ధరావత్ నర్సింహ. సూర్యాపేట జిల్లా దుబ్బతండాలోని ఈ దృశ్యం రాష్ట్ర రైతాంగం ఆవేదనకు అద్దం పడుతున్నది.

# వంద రోజుల్లోనే గందరగోళం!

## మూడు నెలల్లో వ్యవసాయం అతలాకుతలం

## పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి

## సీఎం, మంత్రులు పంటలను పరిశీలించాలి

## నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు కుచ్చుటోపీ

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజం





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో రైతులతో కలిసి ఎండిన పొలాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10 వేలు చొప్పున ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వడగండ్లతో పాటుగా నీళ్లు, కరెంటు లేక ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులకు భరోసా కల్పించేందుకు సీఎం, మంత్రులు వెంటనే ఆయా ప్రాంతాల్లో పర్యటించాలని సూచించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ సర్కార్‌ది అన్ని రంగాల్లో మోసం, వంచన అని అన్నారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తమంటే రాజకీయ గేట్లు ఎత్తామని రేవంత్‌రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులు బాధలో ఉంటే ఒక్క > 2వ పేజీలో

## ఢిల్లీ పెద్దలచుట్టూ ప్రదక్షిణలేనా?

గల్లీలో రైతుల కన్నీళ్లు పట్టవా? > 2

ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ పంటనష్టంపై లేదేం?

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

## ఎల్లో అలర్ట్..

మరో రెండు రోజులు రాష్ట్రమంతా వర్షాలు

వాతావరణ కేంద్రం వెల్లడి > 2





## 40 లక్షల విలువైన మద్యం లూటీ

వైన్ షాపుల్లో ఎమ్మార్పీ కంటే అధికంగా వసూలు చేస్తున్నందుకు ఆగ్రహం

నాలుగు వైన్ షాపులపై గ్రామస్థుల దాడి

భద్రాద్రి జిల్లా టేకులపల్లిలో ఘటన

> 5

## పాలిసెట్ మే 24కు వాయిదా

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం > 9

## 'టెట్' జీవోలో స్వల్ప మార్పులు

సమగ్ర నోటిఫికేషన్ ఆలస్యం

టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తూ ఇటీవలే హైకోర్టు తీర్పు

తాజా నోటిఫికేషన్‌లో అవకాశం కోసం టీచర్ల విజ్ఞప్తి > 9

నిబంధనలు మార్చాల్సిన స్థితి


ప్రభుత్వ పరిశీలనలో ఫైలు

## ఇన్‌చార్జి డీఎంఈ నియామక జీవో రద్దు

రాష్ట్రానికి రెగ్యులర్ డీఎంఈని నియమించాలి > 11

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

# చిన్నపీట చిచ్చు



## కాంగ్రెస్‌లో ముదురుతున్న వివాదం

## పార్టీ అధినాయకత్వం దృష్టికి గుట్ట ఘటన

## ప్రధాని ప్రస్తావించడంతో అధిష్ఠానం సీరియస్

## ప్రకటనల్లో భట్టి ఫొటో మాయంతో ఆజ్యం

## సీఎం రేవంత్‌ను ఆరా తీసిన కాంగ్రెస్ పెద్దలు

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : యాదగిరిగుట్ట చిన్నపీట వివాదం పైకి సమసిపోయినట్టుగా కనిపిస్తున్నా.. కాంగ్రెస్ పార్టీలో మాత్రం అంతర్గతంగా మరింత ముదురుతున్నదని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఉదంతాన్ని పార్టీ అధిష్ఠానం తొలుత లైట్‌గా తీసుకున్నప్పటికీ, చిన్నపీట ఇష్యూ ఉద్దేశపూర్వకంగానే జరిగినట్టు ఫిర్యాదులు అందడంతో ఆ విషయాన్ని కాంగ్రెస్ అధినాయకత్వం సీరియస్‌గా తీసుకున్నట్టు సమాచారం. ప్రధానమంత్రి మోదీ స్వయంగా ఈ అంశాన్ని తన ఎన్నికల ప్రచారాస్త్రంగా ఉపయోగించుకోవడం దీనికి మరింత ఆజ్యం పోసినట్టు అయ్యిందని చెప్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలిసి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల ప్రారంభ వేడుకలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సామాజిక వర్గానికి చెందిన మంత్రులకు పెద్ద పీట వేసి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సామాజిక వర్గానికి చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అవమానపరిచే విధంగా చిన్నపీట వేసి కూర్చోబెట్టడం పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ రకమైన కులవివక్షపై సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు తీవ్రస్థాయిలో > 3వ పేజీలో



## మాదిగలకు కాంగ్రెస్‌లో అన్యాయం

నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా నేనే అర్హుడిని

మల్లు రవికి ఇప్పటికే క్యాబినెట్ హోదా

ఖమ్మం నేతలు నిజాలు దాచేస్తున్నారు

తక్షణమే మీరు జోక్యం చేసుకోండి

సోనియాగాంధీకి సంపత్‌కుమార్ లేఖ

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా తానే అన్నివిధాలా అర్హుడినని, తక్షణమే జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి లేఖ రాశారు. వాస్తవాలను దాచిపెట్టి తనకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాదిగ ఉప > 3వ పేజీలో



రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రమాణం అనంతరం గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హైకోర్టు సీజే అలోక్ అరాధే

## కొలువుదీరిన కొత్త గవర్నర్

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ చేత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్త గవర్నర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు షబ్బీర్ అలీ, సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సహా ఇతర మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు.

### గుట్ట పునర్నిర్మాణం అద్భుతం

వెయ్యేండ్ల కన్నా పురాతనమైన యాదగిరి గుట్ట ఆలయాన్ని పూర్తిగా రాతిశిల్పంతో పునర్నిర్మించడం అద్భుతమని గవర్నర్ సీపీ > 2వ పేజీలో

• మోదీగారి మూడు వేల ముచ్చట.. జనం బారులు తీరెనచట!



'పోస్టాఫీస్‌లో అకౌంట్ ఓపెన్ చేస్తే రూ. 3 వేలు జమ అవుతాయి. ఇది మోదీ ప్రభుత్వ గ్యారెంటీ..' అంటూ కర్ణాటకలోని హుబ్బళిలో వదంతులు వ్యాపించడంతో సమీపంలోని పోస్టాఫీసులకు మహిళలు పోటెత్తారు. అవి వదంతులేనని పోస్టల్ అధికారులు ఎంత చెప్పినా వినిపించుకోలేదు. మంగళవారం రాత్రి వరకు పోస్టాఫీసుల దగ్గర మహిళలు బారులు తీరారు.

## మోగిన తొలి దశ భేరి

21 రాష్ట్రాల్లోని 102 లోక్‌సభ సీట్లకు నోటిఫికేషన్ > 6

నామినేషన్ల ప్రారంభం.. వచ్చే నెల 19న పోలింగ్

# టెన్త్ పేపర్ లీక్!

ప్రశ్నలు బయటికి.. జవాబులు లోపలికి!

పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో కలకలం

సోషల్ మీడియాలో ఆడియో, వీడియో వైరల్

పూర్తి వివరాలు తెప్పించుకున్న కలెక్టర్

హైదరాబాద్, మార్చి 20 (నమస్తే తెలంగాణ)/ఉట్నూరు: పదో తరగతి పరీక్షల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరీక్ష ప్రారంభం కాగానే ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను తెల్లకాగితం మీద రాసి బయటకు తీసుకొని రావడం, వాటికి ఉపాధ్యాయులతో జవాబులు రాయించి తిరిగి విద్యార్థులకు చేరవేయడం, పార్ట్-బీలోని ప్రశ్నలకు ఉపాధ్యాయులే జవాబులు డిక్టేట్ చేయడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపణలున్నాయి. ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు ఇన్విజిలేటర్లను మచ్చిక చేసుకొని మాస్ కాపీయింగ్ వ్యవహారం నడిపిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక పరీక్షా కేంద్రం వద్ద జరిగిన తతంగాన్ని ఆడియో, వీడియో రూపంలో రికార్డు చేసి, సోషల్‌మీడియాలో వైరల్ చేయడం కలకలం సృష్టించింది. విశ్వసనీయ వర్గాల కథకం ప్రకారం.. > 9వ పేజీలో



మెట్‌పల్లి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో బాధితులతో మాట్లాడుతున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, బీఆర్‌ఎస్ నాయకులు

# దళితులపై కాంగ్రెస్ దాడులు

మెట్‌పల్లిలో జడ్పీటీసీ సభ్యురాలి భర్త దాష్టీకం

కులం పేరుతో దూషిస్తూ తండ్రీకొడుకులపై దాడి

అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన

మహబూబ్‌నగర్‌లో కాంట్రాక్ట్ కార్మికులపై దౌర్జన్యం

కర్రలతో చితకబాదిన కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త > 3

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 57 | Ex Farm Live Bird kg 106 | Dressed with Skin kg 186 |
| | Retail Live Bird kg 128 | Skin Less kg 211 |

Conditions Apply

Issued in the interest of consumers